

# సూర్య

ప్రతి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

సోమవారం 30 జూన్ 2025 | పేజీలు 8


# జూరాల ప్రాజెక్ట్ కు ఎలాంటి ధోకా లేదు

- అపోహలు సృష్టించడం మానుకోండి.
- గద్వాల అభివృద్ధి కోసమే ప్రభుత్వానికి మద్దతు
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జూరాల ప్రాజెక్టుకు 100 సంవత్సరాల వరకు ఎలాంటి ధోకా లేదని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గద్వాల నియోజకవర్గంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,రాష్ట్ర మత్స్యకార, యువజన శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి జూరాల ప్రాజెక్టు, ర్యాలంపాడు రిజర్వాయర్ ను సందర్శించారు.

మిగతా 2లో

# కళాకారులకు సంపూర్ణ మద్దతు

- కళాకారుల ఆట, పాట తెలంగాణ ఉద్యమానికి ఊపిరి నింపింది
- ఉద్యమ కారులను ఏకం చేయుటకు పార్టీలకు అతీతంగా హైదరాబాద్ లో ధూం ధాం నిర్వహించాలి.
- బతుకమ్మ అంటే కేసీఆర్ కూతురైంది, ఉద్యమ కారులేమో కొడుకు అల్లుడు, అయిండ్రు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** కళాకారులకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పట్టణం లోని అంబేద్కర్ కళాభవన్ లో తెలంగాణ కళాకారులు ఆధ్వర్యంలో నిర్వహించిన "పాటల పల్లకిలో 12 గంటలు పాలమూరులో " కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నో ఆశలు ఆకాంక్షలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం కొందరి చేతిలోనే బంధీ అయిందని ఆయన అన్నారు. బతుకమ్మ అంటే ఆ ఇంటి ఆడపడుచు అయిందని, ఉద్యమకారులు అంటే కొడుకు, అల్లుడు అయ్యారని ఆయన ఆరోపించారు. మీ పాట లేనిదే తెలంగాణ ఉద్యమం లేదన్నారు. కవులు , కళాకారులు, గాయకులు, వారి పాట, ఆటల తోనే ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడింది అని తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర విలువ కట్టలేనిదని ఆయన చెప్పారు. గూడ అంజన్న, జయరాజ్, గోరేటి వెంకన్న, అందెశ్రీ లు కలం కు మీ గళం తోడై తెలంగాణ ఉద్యమాన్ని ప్రతి పల్లెకు, ప్రతి గూడెంకు , ప్రతి వాడకు ప్రతి ఊరికి తీసుకువెళ్ళారని ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరిని ఉద్యమ ఆవశ్యకతను గురించి ఆలోచించే విధంగా మీ ఆట , పాట చేశాయని అనుటలో అతిశయోక్తి లేదు అని ఆయన చెప్పారు. ఊరు వాడా అనే తేడా లేకుండా తెలంగాణ ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళడం లో కళాకారులు అందరూ సఫలీకృతం అయ్యారని ఆయన చెప్పారు. కానీ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత గత పది సంవత్సరాలుగా పాట మీద, కళల మీద గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్బంధం విధించిందని ఆయన ఆరోపించారు. మీ ఆట, పాట, తెలంగాణ ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం అని ఆయన చెప్పారు. ప్రజా ప్రభుత్వం కళాకారుల పైన సానుకూల దృక్పథం తో ఉందని ఆయన అన్నారు. కేసిఆర్ ను అధికారంలో నుండి దించడం లో , ప్రజా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడంలో కళాకారుల కృషి అభినందనీయం అని ఆయన అన్నారు. నిజాయితికి నిలువెత్తు నిదర్శనం కళాకారులని ఆయన చెప్పారు. మళ్ళీ ఒక్కసారి కేసిఆర్ అధికారంలోకి వస్తే నరమాంసం రుచి తెలిసిన రాబందుల్లా మీద పడేందుకు సిద్దంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. పార్టీలకు అతీతంగా తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన వారిని ఏకం చేసి హైదరాబాద్ లో ధూం ధాం నిర్వహించాలని, మీ సమస్యలు పరిష్కారించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, అంజయ్య గౌడ్, ఉద్యమ కవి గాయకులు నేర్నాల కిషోర్, టిపిసిసి సాంస్కృతిక సేన అధ్యక్షులు చక్రాల రఘు, జిల్లా కళాకారులు టంకర శ్రీనివాస్, ఎదిర నరసింహులు, ఎదిర బాలస్వామి, రాష్ట్ర మహిళా కళాకారులు అంతడుపుల రమాదేవి, డప్పు స్వామి, మురళి, జక్కగోపాల్ తదితరులు పాల్గొన్నారు. 41

# జడ్చర్లలో రాజరిక పాలన నడుస్తుంది

- అమ్మ,అన్న, తమ్ముడు ప్రోటోకాల్ లేకుండా ఎస్కార్ట్ ఆ..?
- మా అక్క పేరు పై రెండుకరాలు ఎక్కడ ఉన్నాయి..!
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండునెలల కే భూదాన్ భూమికి ఎన్ ఓ సి
- ఖాజా గూడా భూముల పై కాదు కళ్ళ ముందు ఉన్న నల్లకుంటను చూడు
- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి బురద జల్లడం అలవాటు అయ్యింది
- మాజీ మంత్రి,ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి

**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్ :** జడ్చర్ల ప్రజలను అయోమయంలో పడేసి ప్రతి పక్ష పార్టీ పై నిత్యం బురద జల్లడం స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి అలవాటుగా మారిందని రాజకీయాలలోకి కుటుంబ సభ్యులను లాగే దిగజారుడు తనానికి ఆయన జారిపోయాడని మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆదివారం జడ్చర్ల పట్టణంలో నీ ఓ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ అనిరుద్ రెడ్డి అదికరంలోకి వచ్చిన తర్వాత నిత్యం నియోజక వర్గంలో నీ ప్రజలను గందర గోళం పాలు చేస్తూ తనేదో గొప్పవాడిలా చెప్పుకుంటున్నాడని ఎద్దేవ చేశారు. లయన్స్ క్లబ్ ప్రారంభోత్సవానికి వెళ్ళి అక్కడ రాజకీయాలు మాట్లాడడం సరికాదన్నారు. సిగ్నల్ గడ్డ దగ్గర వేస్తున్న జాతీయ రహదారి పై పాత బజార్ ప్రజలకు ఎలాంటి అపోహాలు వద్దని పాత బస్టాండ్ కి వెళ్ళే రోడ్డు ఉంటుందని అన్నారు. ఈ రోడ్డు పాత బస్టాండ్ కి వెళ్ళదని బస్సులు దిగడానికి రాదని ఎమ్మెల్యే అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.



విలేకరుల సమావేశంలో రోడ్డు మ్యాపు చూపిస్తున్న లక్ష్మారెడ్డి

మిగతా 2లో

# సాయిచంద్ విగ్రహాన్ని ఆవిష్కరించిన తన్నీరు హరీష్ రావు



**అమరచింత, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీలో సాయంత్రం ఏడు గంటలకు తెలంగాణ సాధన గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ సాయిచంద్ యొక్క 2వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహానికి రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ మాజీ చైర్పర్సన్ రజనీ సాయిచంద్ లు ఆవిష్కరించారు. అమరచింత పట్టణంలో పెద్ద ఎత్తున ఉమ్మడి జిల్లాలను బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అమరుడు సాయిచంద్ కు ఘనంగా జోహార్లు అర్పించారు. మాజీ మంత్రులు కే శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిట్టెం రామ్మోహన్ రెడ్డి, జయపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, పలువురు ఆవిష్కరణ సభలు పాల్గొన్నారు.

## శితిథిలావస్థలో మైలగడ్డ బస్టాండ్

### కనీసం మరమ్మతులకు నోచుకోని మైలగడ్డ బస్టాండ్



**కేటి దొడ్డి మేజర్ న్యూస్:** మండల పరిధి ప్రారంభంలోనే ఉన్న మైలగడ్డ బస్ స్టాండ్ శిథిలవస్థకు చేరింది. చాలా సంవత్సరాల కిందట ఈ బస్ స్టాండ్ నిర్మించారు. రాయచూరు ఇటు గద్వాల ఇతర ప్రాంతాలకు ఇక్కడి నుండే ప్రయాణం మొదలుపెడతారు. చాలామంది ప్రయాణికులు ఈ బస్టాండ్ దగ్గర సేదతీరి తమ తమ గమ్యాలకి చేరుకుంటారు. ప్రస్తుతం ఆ బస్టాండ్ శితిథిలావస్థలో ఉండడంతో ప్రయాణికులు ఎండకు నీచొని బస్సులు ఇతర వాహనాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. చాలా ఏళ్ల కిందట నిర్మించిన బస్టాండ్ కావటంతో పూర్తిగా దెబ్బతినింది దీని కారణంగా ప్రయాణికులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం నూతన మైలగడ్డ బస్టాండ్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుద్ధారం పాటిగడ్డ తాండాకి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మాజీ సింగిల్ విండో డైరెక్టర్ పాత్లవత్ నార్యనాయక్ ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెఘ రెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం కింద అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయల పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు.

## అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత





**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండలం గోపన్ పేట శివారులో 29 వ తేదీన అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా దొంగతనంగా కరివేన గ్రామ శివారులోని ఊక చెట్టు వాగులో నుండి రెండు ట్రాక్టర్లు ఇసుక నింపుకొని ఆత్మకూరు లో అమ్ముకొనుటకు వెళ్ళుతుండగా అట్టి రెండు ఇసుక ట్రాక్టర్లను గోపన్నపేట గ్రామ శివారులో పట్టు కొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చెయ్యనైనది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



**గండీడ్ మేజర్ న్యూస్:** గండీడ్ మండలం కొమిరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుంది అని విడతలవారీగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు చేరే విధంగా గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, రాములు,బాలకిష్టయ్య,చెన్నారెడ్డి, తిరుపతయ్య,వెంకన్న గౌడ్, భగవంతు రెడ్డి,రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూరాల ప్రాజెక్ట్ కు ఎలాంటి ఢోకా లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఓ మాజీ శాసనసభ్యులు నాయకులు మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టులో కూలిపోతది,ఎక్కువ వాహనాలు తిరగడం వల్ల ప్రాజెక్టు కూలిపోతుందని ప్రజలకు భయాందోళన కల్పిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని,ఆది సరైన పద్ధతి కాదని, జూరాల ప్రాజెక్టులో కొంత సమస్యలు ఉన్న మాట వాస్తవమే కానీ ప్రాజెక్టు కూలిపోయేంత పరిస్థితి (కాదు) లేదన్నారు. సమస్య లేకపోయినా కూడా ప్రజలకు తప్పుడు మాటలు చెప్పి ప్రజలకు భయాందోళన కల్పించడం సరైన పద్ధతి కాదని సూచించారు. ఏ ప్రభుత్వాలు వచ్చిన ప్రాజెక్టులను మరింత అభివృద్ధి చేయాలా ప్రాజెక్టుల్లో పూర్వ వైభోగం తీసుకురావడానికి కృషి చేయడం జరుగుతుందని,కానీ ప్రాజెక్టులను నాశనం చేయాలని ప్రాజెక్టులను రిజర్వాయర్లను పోతేపోనీ అని ఎవరు కూడా అనుకోరని,గత ప్రభుత్వంలో కూడా ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందని,ఇప్పుడు ఈ ప్రభుత్వంలో కూడా ప్రాజెక్టులో ఉన్న చిన్నచిన్న సమస్యలను మరమ్మతులను పరిష్కరించే విధంగా మరియు ప్రాజెక్టులకు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసే విధంగా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని,ఎప్పటికప్పుడు ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది తెలిపారు. ప్రాజెక్టు లోపలికి వెళ్లడానికి కూడా పరిస్థితి బాగాలేదని మాట్లాడడం సరైన పద్ధతి కాదు ఈ ఫోటోల ద్వారా చూడండి ప్రాజెక్టు లోపల అధికారులు లోపలికి వెళ్లి పరిశీలిస్తున్నారు. మీరు (జర్నలిస్టు) కూడా మాతో పాటు వస్తే ప్రాజెక్టు లోపలికికెళ్లి చూడవచ్చు. విలేకరులు రేపు ప్రాజెక్టు సందర్శనకు వెళ్లి లోపల ఎలాంటి సమస్యలు లేవని ప్రజలకు నిజనిజాలు చూపించే విధంగా మీడియా ద్వారా ప్రజలకు కూడా వాస్తవాలు చెప్పడానికి అవకాశం ఉంటుంది కాబట్టి, రేపు (సోమవారం) మీరు ( జర్నలిస్టు) ప్రాజెక్టు దగ్గరికి రండి మేము తీసుకువెళ్లి వాస్తవాలను చూపిస్తామని,అందువల్ల ఎవరైన ప్రజలను తప్పుదోవ పట్టించకుండా నిజనిజాలు తెలుసుకొని మాట్లాడాలని కోరారు. గద్వాల నియోజకవర్గంలో నేను ఏ పార్టీ అని విమర్శిస్తున్నారు.



అభివృద్ధి పార్టీ గద్వాల అభివృద్ధి కోసమే అధికార పార్టీకి మద్దతు తెలపడం జరిగిందని సమాధానం ఇచ్చారు. గద్వాల నియోజకవర్గంలోని ప్రజలు ,రైతాంగం, వ్యాపారస్తులు అభివృద్ధి చెందాలని గద్వాల నియోజకవర్గం రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గల కన్నా ముందు ఉండాలని సదుద్దేశంతో అధికార పార్టీలో భాగస్వాములై మద్దతు తెలపడం జరిగిందని పేర్కొన్నారు.గతంలో గట్టు మండలం ఆసియా ఖండంలోనే అక్షరాస్యతలో వెనుకబడిందని, ప్రస్తుతం గట్టు మండలం 62 శాతం పెరగడం జరిగిందన్నారు. అదేవిధంగా గద్వాల పట్టణంలో, ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం అదేవిధంగా అన్ని విధాలుగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవడం గద్వాల పట్టణంలో కూడా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని, కొన్ని చిన్నచిన్న సమస్యల వల్ల కొన్ని ప్రాంతాలలో అభివృద్ధి ఆలస్యం అవుతున్నాయని,వాటిని కూడా వెంటనే పరిష్కరించి అభివృద్ధి చేసే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. నా చివరి శ్వాస వరకు గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ ఎంపీపీ ప్రతాప్ గౌడ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, జిల్లా సీనియర్ నాయకులు జి.వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్ శ్రీను ముదిరాజ్, నాయకులు గోవిందు,కురుమన్న,ధర్మ నాయుడు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో రాజరిక పాలన నడుస్తుంది

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు ఇచ్చిన మ్యాప్ లోనే రోడ్డు పై డివైడర్ క్లియర్ గా ఉందన్నారు. అలాగే వంద పడకల ఆసుపత్రి విషయంలోనూ ఆయన మొదటి నుంచి అవగాహన రాహిత్యంగా మాట్లాడుతున్నాడని ఆసుపత్రి కడుతున్నప్పుడు జాతీయ రహదారి విస్తరణ మొదలు కాలేదని పేర్కొన్నారు. ఆసుపత్రి పనులు మొదలయ్యాక రోడ్డు వేయడంతో పాటు నేషనల్ హైవే అధికారులు అక్కడ బ్రిడ్జి ఎత్తు పెంచడంతో ఆసుపత్రి కిందకు కనిపిస్తోందన్నారు. ఇక ఆసుపత్రి దగ్గర మా అక్క పేరుతో రెండకరాల అసైన్డ్ భూమి ఉందని ఆసుపత్రికి రోడ్డు వేసేందుకు ఇప్పించాలని ఆయన స్టేట్ మెంట్లు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. అసలు అక్కడ తమ అక్క పేరుతో ఎలాంటి భూమి లేదని ఆసుపత్రి సమీపంలో పట్టా భూమిలో తన అల్లుడు, మాజీ సర్పంచ్ సీతారాం కొంత భూమిని కొనుగోలు చేశారని స్పష్టం చేశారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు ఆసుపత్రి కోసం స్థలం లేక పోవడంతో ఇక్కడున్న అసైన్డ్ భూమి రెండెకరాలకు తనే స్వయంగా డబ్బులు రైతులకు చెల్లించింది భూమి నీ ప్రభుత్వానికి ఇప్పించి ఆసుపత్రి నిర్మించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేకు చేతనైతే ఆసుపత్రి ముందే మరో రెండెకరాల భూమి ఉందని రైతులతో మాట్లాడి వారికి నష్ట పరిహారం చెల్లించి ఆసుపత్రిని ఇంకా విస్తరించాలని సూచించారు. తన హయంలోనే ఇంటెస్టివ్ కేర్ మంజూరైంది గుర్తు చేశారు. ఇప్పుడున్న ఆసుపత్రిలో అది నిర్మించడం వలన రోగులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని అక్కడ కడుతున్న నిర్మాణాలను ఆపాలని అన్నారు. తానే స్వయంగా గతంలో ఆసుపత్రికి నేరుగా రోడ్డు వేస్తానని చెప్పిన కూడా కావాలని రాజకీయాలు చేసేందుకు గతంలో పోలీసులను పంపించి అడ్డుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైన తానే తన సొంత డబ్బులతో ఆసుపత్రికి సీసీ రోడ్డు వేస్తానని అన్నారు. ఎమ్మెల్యేకు చేత నైతే ఆసుపత్రిలో ఇప్పటికైనా సిబ్బంది పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సవాల్ విసిరారు. **చేత నైతే రోడ్డు కొలిచి ఇండ్లు తీసేయి :** జడ్చర్ల పట్టణంలో వేస్తున్న జాతీయ రహదారిలో తమ పార్టీ నాయకుల ఇండ్లు పోతాయని నేను డిజైన్ మార్పించినట్లు ఎమ్మెల్యే ఆరోపణలు చేస్తున్నాడు. ఆయనకు చేత నైతే కొత్త బస్టాండ్ నుంచి ఆసుపత్రి వరకు టేపు పట్టించి రోడ్డు మధ్యలో నుంచి యాభై ఫీట్లు కొలిచి అడ్డుగా ఉన్న ఇండ్లను కూల్చేయించాలని సవాల్ విసిరాడు. **నల్లకుంట పై ఎందుకు మౌనం :** అక్రమాలను సహించను



ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర రోడ్డు వేసేందుకు మార్గాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి.



ఆసుపత్రిలో నిర్మిస్తున్న ఇన్సెంటివ్ కేర్ భవన పనులు.

అంటూ గొప్పలు చెప్పే ఎమ్మెల్యే హైదరాబాద్ లో హైడ్రా సరిగా పనిచేస్తా లేదు ఖాజా గూడా భూములను కాపాడాలని కోర్టు పోయిన ఆయనకు తన నియోజక వర్గంలో తను అధికారంలోకి వచ్చిన తర్వాత కబ్జా కు గురైన నల్లకుంట ఎందుకు కనిపిస్త లేదు అని లక్ష్మారెడ్డి ప్రశ్నించారు. కోర్టు లో రెండెకరాల ఎఫ్ టి ఎల్ పరిధిలో భూమి ఉంది తీర్పు వచ్చిన అది ఎందుకు పట్టించుకోవడంలేదు అన్నారు. ఇక టి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కబ్జాలు చేస్తున్నారు అని ఆరోపిస్తున్నారు కదా ఎక్కడ కబ్జా చేశారో నిరూపించాలని సవాల్ విసిరాడు. ఎమ్మెల్యే సొంత గ్రామంలోనే దేవుడి మాన్యం దాదాపు 80 ఎకరాలు ఏళ్ల తరబడి యెవరు అనుభవిస్తున్నారు..? దాని ఆదాయం ఎంత వస్తుంది..? చేతనైతే శ్వేత పత్రం ఇవ్వమని డిమాండ్ చేశారు. **ఉదండపూర్ నిర్వాసితులకు పరిహారం ఎప్పుడూ ! :** పాలమూరు ఎత్తిపోత లలో భాగంగా మండల పరిధిలో నిర్మిస్తున్న ఉండండపుర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల ప్రజలకు అర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ను ఆరు నెలల్లో పెంచుతాననీ ఇచ్చిన హామీ నెరవేర్చు కావాలని లేదంటే ఆయన ఇచ్చిన ఆరు నెలల గడువు మరో రెండు నెలల్లో ముగుస్తుందని అప్పుడు తామే స్వయంగా ప్రజల తరుపున పోరాడుతానని హెచ్చరించారు.

**ఇసుక పై ద్వంద వైఖరి..! :** ఎన్నికల కంటే ముందు మిడ్జిల్ అయ్యా వారి పల్లి గ్రామంలో సీజ్ చేసిన ఇసుక క్వారీ దగ్గరకు వెళ్ళిన అనిరుద్ రెడ్డి తను అధికారంలోకి వచ్చాక ఒక చెంచా ఇసుక కూడా పోనివ్వనని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే ఇసుక మొత్తం ఖాళీ చేశాడని విమర్శించారు. ప్రజలను మోసం చేయడం, అయోమయంలో కి నెట్టడం నేను మంచోడినీ అని ప్రచారం చేసుకోవడం తో పాటు తమ బి అర్ ఎస్ పార్టీ పై బురద చల్లడం అలవాటుగా మారిందన్నారు. ఇప్పటికైన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హుందా రాజకీయాలు చేయాలని అనుభవ రాహిత్య మాటలు మానుకోవాలని హితవు పలికారు. తను అధికారంలో ఉన్నప్పుడు తన సొంత వారి కోసం ఏనాడు ప్రోటోకాల్ పాటించ కుండా పోలేదని అన్నారు. గెలిచిన కొత్తలో పోలీసులే వద్దు అన్న ఎమ్మెల్యే ఇప్పుడు అది మరిచి తనతో పాటు అమ్మకు, అన్నకు కూడా పోలీసు ఎస్కార్ట్ వాడుతున్నారని ఇది రాజరిక పాలనగా మారిందన్నారు.తన అక్క ప్రభుత్వ అసైన్డ్ భూమి కబ్జా చేసిందని చేసిన వ్యాఖ్యల పై త్వరలోనే న్యాయ సలహా తీసుకొని పరువు నష్టం దావా వేస్తానని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హెచ్చరించారు.

## నీటి గుంతలో జారిపడి మహిళా మృతి

**ఊర్కొండ, మేజర్ న్యూస్:** నీటి గుంతలో జారిపడి మహిళా మృతి చెందిన సంఘటన ఊర్కొండ మండలంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన చిక్కొండ పద్మమ్మ (40) తన భర్త చిక్కొండ కోటయ్య ఊర్కొండ పేట శివారులోని తన సొంత పొలంలో గుంటుక తోలుతుండగా అతని వెనకాలే చిన్న చిన్న పనులు చేసుకుంటూ ఉన్నది. నీళ్లు తీసుకురావడానికి నీటి గుంత వద్దకు వెళ్లి కాలుజారి అందులో పడిపోయినది. చాలాసేపటి వరకు భార్య పద్మమ్మ రాకపోయేసరికి భర్త కోటయ్య వెళ్లి నీటి గుంత వద్ద చూడగా అందులో కనిపించేసరికి రోధిస్తూ ఉండగా పరిసర ప్రాంత రైతులు వచ్చి నీటి గుంతలో నుండి పద్మమ్మను బయటకు తీశారు. ఆమె అప్పటికే మృతి చెందినదని స్థానికులు తెలిపారు.

## పాండురంగారెడ్డి సేవలు మరువలేనివి.
## ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని మిట్ట సద గోడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన ఆదివారం మిట్ట సద గోడు గ్రామంలో నిర్వహించిన పాండురంగారెడ్డి దశదినకర్మ సంతాప సభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాండురంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ మనుగడ కోసం నిరంతరం కృషి చేశాడన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా కార్యకర్తల కోసం వెన్నంటి ఉన్నారన్నారు. గ్రామ అభివృద్ధి తో పాటు కార్యకర్తల సంక్షేమానికి నిరంతరం పాటుపడే వారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు పాత్రను పోషించారన్నారు. పాండు రంగారెడ్డి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మర్చిపోదని గ్రామాభివృద్ధిలో వారి కుటుంబ పాత్ర ఎప్పటికీ ఉంటుందన్నారు. అతని ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కె వి ఎన్ రెడ్డి కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పండిత్ రావు అచ్చంపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యామ మల్లయ్య సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి అనంతరెడ్డి అల్వాల్ రెడ్డి రమేష్ గౌడ్ నారాయణరెడ్డి బొజ్జ కృష్ణారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి ఉత్సవ ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మంత్రి కి సన్మానం




**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని వీరభద్ర స్వామి ఉత్సవ ఆలయ కమిటీ సభ్యులు, యాదవ నగర్ యూత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు, యువజన మత్స్యశాఖ మంత్రివర్యులు డా వాకిటి శ్రీహరి ని సన్మానించి, ఆలయ అభివృద్ధి కి మంత్రి గా మీ వంతు తొడ్పాలని కోరడమైనది.ఈ కార్యక్రమం లో కల్లూరు నాగప్ప, గుంతలి శివకుమార్, శివ కుమార్ మేస్త్రి, ఈసారి నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభను జయప్రదం చేయండి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం జిన్నారం గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో గ్రామ శాఖ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న నేటికి గ్రామంలో అంటరానితనం పెత్తందారి వ్యవస్థలు జోరుగా కొనసాగుతున్నాయని జులై ఐదున మరికల్ మండల కేంద్రంలో సిపిఐ మహాసభలను జులై ఐదవ తారీకు రోజున ఫంక్షన్ హాల్ లో జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఇట్టి కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. బాల నరసింహ హాజరవుతున్నారని ఆయన తెలిపారు.పార్టీ సభ్యులు పాల్గొని జిల్లా మూడవ మహా సభను విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మాసన్న, వెంకటన్న, జమూలన్న, రాజు మనమ్మ,, భాగ్యమ్మ రాఘవేంద్ర రాములు తదితరులు పాల్గొన్నారు.

## సీబీఎం ట్రస్టు ఆధ్వర్వంలో ఇళ్ల బాధితులకు సహాయం

### - సీపీఎం ట్రస్టు చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ





**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని సిరసనగండ్లలోని అయోధ్యనగర్ (గుట్ట)లో సీతారామచంద్రస్వామి దేవాలయ భూముల్లో అక్రమ కట్టడాలను అధికారులు కూల్చివేయడంతో. ఆదివారం సీబీఎం ట్రస్టు చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ బాధిత కుటుంబాలను పరమార్శించి కూలిన ఇళ్లను పరిశీలించారు. ఇళ్లు కోల్పోయిన బాధితులకు ట్రస్టు ద్వారా చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ఒక్కొక్కరికి 25 కేజీల బియ్యం, నిత్యవసర వస్తువులలతో పాటు దుప్పట్లు, రూ. 5 వేల నగదును అందజేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇళ్లు కోల్పోయిన బాధితులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో బాధితులకు త్వరలోనే ఇళ్ల స్థలాలతో ఇందిరమ్మ ఇళ్లు మ కంజూరు చేసి ఆదుకుంటామని ఆమె పేర్కొన్నారు. అదే విధంగా చారకొండ మండల కేంద్రం నుంచి మర్రిపల్లి వరకు చేపట్టిన బైపాస్ రోడ్డు నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన వారికి త్వరలోనే ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో ఇళ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి ఆదుకోవడం జరుగుతుందని సీబీఎం ట్రస్టు చైర్ పర్సన్ చిక్కుడు ఆనురాధ తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్‌ంగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు కళ్లు ముత్యాలమ్మ, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి జైపాల్, మండల యూత్ ప్రసిడెంట్ గణేష్ గౌడ్, నాయకులు నర్సింహరెడ్డి, ప్రశాంత్ నాయక్, రూప్ సింగ్ నాయక్, సందీప్ రెడ్డి, కళ్లు సురేందర్రెడ్డి, రమేష్ రెడ్డి, జేసీబీ వెంకటయ్యగౌడ్, బొడ్డు దశరథం, సిద్దు, రమణ, వెంకటయ్య, బుజ్జిరెడ్డి, శంకర్, మోనచారి, చెన్నయ్య, హుసేన్, యాదయ్య, నరేష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## జులై 1నుండి పాలెం డిగ్రీ కళాశాలలో ఎప్ సెట్ ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ దృవపత్రాల పరిశీలన

### - కౌన్సిలింగ్ చీఫ్ వెరిఫికేషన్ ఆఫీసర్ డాక్టర్ పి రాములు



**బిజినపల్లి మేజర్ న్యూస్:** జులై 1 నుండి 4 వరకు బిజినపల్లి మండలం పాలెం శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల(ఎ)లో ఎప్ సెట్– 2025 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ ధృవపత్రాల పరిశీల ప్రారంభమవుతుందని ఆ కళాశాల ప్రిన్సిపల్, కౌన్సిలింగ్ వెరిఫికేషన్ ఆఫీసర్ డాక్టర్ పి రాములు తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఎప్ సెట్–2025 ప్రవేశ పరీక్ష రాసి అర్హత సాధించిన విద్యార్థులు ఆన్లైన్ లో స్లాట్ బుక్ చేసుకుని ధ్రువపత్రాల పరిశీలనకు హాజరుకావాలని తెలిపారు. ఈ దృపత్రాల పరిశీలనకు హాజరయ్యే విద్యార్థులు ఎప్ సెట్ 2025 ర్యాంక్ కార్డు, ఆధార్ కార్డు, ఇంటర్మీడియట్ లేదా తత్సమాన అర్హతల సర్టిఫికెట్, ఎస్ ఎస్ సి మార్కుల మెమో,4 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు బోనఫైడ్ సర్టిఫికెట్లు, టిసి, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కులం ధ్రువీకరణ పత్రం, స్థానిక ధ్రువీకరణ పత్రం అన్నీ రెండు జతల జిరాక్స్ పత్రాలతో పాటు రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు తమ వెంట తీసుకురావాలని తెలిపారు.ఈ దృవపత్రాల పరిశీలన జులై 4 వరకు కొనసాగుతుందని అన్నారు.

# బయోసైన్స్ టీచర్ కాశీంబీని సస్పెండ్ చేయడం సరికాదు

### - ఆవాజ్ నారాయణపేట జిల్లా నాయకులు మౌలాలి.




**మద్దూర్ మేజర్ న్యూస్:** మతోన్మాద మూకల అరాచకానికి తలొగ్గి విద్యార్థులకు శాస్త్రీయ విద్యను బోధించిన యాలాల మండలం జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ బయోసైన్స్ టీచర్ కాశీంబి ని విధులనుండి సస్పెండ్ చేయడం సరికాదని, డిఈఓ పై చర్యను తీసుకోవాలని ఆవాజ్ నారాయణపేట జిల్లా నాయకులు మౌలాలి తీవ్రంగా ఖండించారు. అక్రమ సస్పెన్షన్ను వెంటనే రద్దు చేసి, తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా జడ్పీహెచ్ఎస్ యాలాల బాలికల పాఠశాలలో పనిచేస్తున్న కాశీంబీ బయోసైన్స్ పాఠ్యాంశ బోధనలో భాగంగా ప్రత్యక్షంగా పిల్లలకు అవగాహన కల్పించడం కోసం చనిపోయిన జంతువు మెదడును ప్రదర్శిస్తూ పాఠ్యం బోధించారు. పిల్లలకు అవగాహన కల్పించడం కోసం అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలిని అభినందించాల్సింది పోయి మతోన్మాద మూకల దుష్ప్రచారానికి తలొగ్గి ప్రభుత్వం ఆమెను సస్పెండ్ చేయించడం దుర్మార్గం అని మండిపడ్డారు. పాఠ్యాంశ బోధనతో గాని, పాఠశాలతో గాని ఎలాంటి సంబంధం లేని మతోన్మాద మూకలు వచ్చి ఆందోళన చేసి, పాఠశాల వాతావరణం చెడగొడుతుంటే వారిపై చర్యలు తీసుకోవాల్సిన డీఈఓ ఉపాధ్యాయురాలిని సస్పెండ్ చేయడం శోచనీయం అన్నారు. ఇలాంటి చర్యలు మతోన్మాద మూకలకు మరింత బలం చేకూరుస్తాయని, శాస్త్రీయ పద్ధతిలో అంకిత భావంతో ప్రయోగాత్మక పద్ధతిలో బోధించే టీచర్లను మానసిక క్షోభకు గురిచేసి, సృజనాత్మక బోధన చేయకుండా చేస్తాయి. గతంలో నిజామాబాద్, రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో మతోన్మాదులు అదే రకమైన దాడికి పాల్పడ్డారు. అదే వరుసలో యాలాల ఉపాధ్యా యురాలిని టార్గెట్ చేశారు. శాస్త్రీయ భావజాలంతో పనిచేసే టీచర్లపై దాడులు చేస్తున్న వీరి లక్ష్యం విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానం అందకుండా చేసి, మూఢ విశ్వాసాలను పెంచి పోషించడమే. మతోన్మాదుల పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. టీచర్ కాశీంబీపై విధించిన అక్రమ సస్పెన్షన్ రద్దు చేసి, మొత్తం ఘటనపై సమగ్ర విచారణ జరిపి అబద్ధాలు ప్రచారం చేసి పాఠశాల పైకి మతోన్మాద మూకలను ఎగదోసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అవాజ్ జిల్లా నాయకులు హస్సన్, మొహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి పోలీస్ విధులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్






**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** రాత్రి వేళల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహించే పెట్రోలింగ్ , బ్లూ కోల్ట్స్, బీట్ డ్యూటీ లను జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ అర్ద రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అందులో భాగంగా గద్వాల్ పట్టణం లోని వైయస్ఆర్ చౌక్, న్యూ బస్ స్టాండ్, కృష్ణ వేణి చౌక్ ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీలు చేసి పెట్రోలింగ్, బీట్, బ్లూ కోల్ట్స్ డ్యూటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా విధులలో ఉన్న అధికారులతో, సిబ్బంది తో ఎస్పీ మాట్లాడుతూ అర్ద రాత్రి రోడ్లమీదకు వారిని తనిఖీలు చెయ్యాలని, అనుమానాస్పద వ్యక్తులను ఫ్రింగర్ ప్రింట్ ద్వారా పాపీలన్ డివైస్ లో చెక్ చెయ్యాలని అన్నారు. ప్రతి వాహనదారుడిని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చెయ్యాలని, వాహనాలను తనిఖీ చెయ్యాలని ఆదేశించారు. లాడ్జీలలో తనిఖీలు చేపట్టి కొత్తగా ఉండే వారి వివరాలు పరిశీలించాలని , బీట్ సిబ్బంది కాలనీలలో విస్తృతంగా తిరగాలని, ప్రాపర్టీ నేరాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ వెంట డి. ఎస్పీ మొగిలయ్య, సి ఐ టంగుటూరి శ్రీను, ట్రాఫిక్ ఎస్సై బాలచందర్ అన్నారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి జిల్లా సహాయ బీసీ అభివృద్ధి అధికారి ఆంజనేయులు





**గోపాలపేట మేజర్ న్యూస్ :** విద్యార్థులకు మెనూ ప్ర కారంగా నాణ్యమైన వేడివేడి భోజనం అందించాలని సహాయ బీసీ అభివృద్ధి అధికారి ఎస్ ఆంజనేయులు అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వం బీసీ బాలికల బాలుర వసతి గృహాలను ఆయన తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహ ఆవరణ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలిని సూచించారు విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలను పరిశీలించి వంటగది పరిశుభ్రత పాటించాలని గృహ సిబ్బందికి చెప్పారు స్టాక్ రిజిస్టర్ నిర్వహణ కచ్చితంగా పాటించాలని ఆదేశించారు కచ్చితంగా మెనూ పాటించాలని వేడివేడి భోజనం విద్యార్థులకు అందించాలని భోజనం ముందు తరువాత ప్లేట్లు చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కునే విధంగా సిబ్బంది వసతి గృహ సంక్షేమ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం పూజించారు ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు రమేష్ గౌడ్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల చైతన్యం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు



**రేవల్లి మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశానుసారం ఆదివారం అనంతపూర్, ఏదుల, గొల్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలను చైతన్యం చేయాలని ఏదుల మండల బిఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు రాజు రెడ్డి,సుల్తాన్ మాజీ సర్పంచులు రమేష్ యాదవ్, బంకల సునీల్, నరసింహారెడ్డి, మండల సినియర్ నాయకులు హనుమంతు యాదవ్, శంకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, అబ్దుల్ మహమూద్, బంకల వినోద్, బంకల స్వామి, పగడాల రవి, అబ్దుల్లా, ప్రవీణ్ కుమార్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, ఉప సర్పంచ్లులు జమ్మి శేషయ్య, ఆంజనేయులు, వెంకట్ స్వామి, అద్దం కురుమయ్య, సత్తార్, బత్కయ్య, బాలస్వామి, బంకల రాములు, మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టు స్వేచ్ఛ చిత్రపటానికి నివాళులు అర్పించిన - మిడ్జిల్ పత్రిక విలేకరులు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** సినియర్ పాత్రికేయురాలు ,టివీ జర్నలిస్టు స్వేచ్ఛ మృతి చెందడం పట్ల మండల కేంద్రంలోని టీయూడబ్లుజే ,ఐజేయూ జిల్లా కోశాధికారి, మండల అధ్యక్షులు ఎన్నం మహేష్ కుమార్ ఆద్వర్యంలో స్వేచ్ఛ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మౌనం పాటించారు.. ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయులు రాజేష్, సత్యనారాయణ గౌడ్, భీంరాజ్, బరిగెల శ్రీనివాసులు, మారేపల్లి శ్రీనివాసులు, ఎల్మశెట్టి శ్రీనివాసులు, విజయ్, బాల్ నారాయణ,యండి.నిరంజన్, వరుణ్ రాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గుంతల మయంగ మారిన రోడ్లు, స్వచ్ఛందంగా మట్టి వేసిన గ్రామస్థులు





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉలిగుండం గ్రామస్తులు రోడ్లు సరిగా లేక ఎన్నో ఏళ్లుగా రాకపోకలకు ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. కానీ ప్రభుత్వం కాని అధికారులు పట్టించుకోకపోవడంతో, గుంతల మయమైన బిటి రోడ్డుకు గ్రామస్థులు అందరూ కలిసి ట్రాక్టర్లతో మట్టిని తరలించి మరమ్మత్తులు చేయించారు.మొదట బీఆర్ యస్ సీనియర్ నాయకులు కిషన్ రావు పనులు ప్రారంభించారు.ఇట్టి పనులకు గ్రామస్తులు పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా పనులలో పాల్గొనడం జరిగింది.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరచి ఉలిగుండం బిటి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని గ్రామస్తులు కోరారు.

## 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనపై రచ్చబండ కార్యక్రమం






**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని క్యాతన్ పల్లి గ్రామంలో ని శక్తి కేంద్రం లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలనపై ప్రజలతో మమేకమై చర్చించి,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి పథకాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.వికసిత్ భారత్ లక్ష్యంగా నరేంద్ర మోడీ సుపరిపాలన అందిస్తున్నారని ప్రజలకు తెలియజేయడం జరిగింది.ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపికి అత్యధిక సీట్లు ఇచ్చి గెలిపించాలని ప్రజలని కోరారు.అదేవిధంగా నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు సంజీవ్ గౌడ్ మరియు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షుడు అబ్దుల్ నబీ, జిల్లా కార్యదర్శి గోపాల్ రావు, శక్తి కేంద్రం ఇంచార్జి మోనేష్, మండల నాయకులు అంజయ్య గౌడ్ మరియు బూత్ అధ్యక్షులు కావలి లాలప్ప, చిన్న రాజు గౌడ్ మరియు సీనియర్ నాయకులు కుమ్మరి నారాయణ, వెంకటప్ప, బోయిని పార్వతయ్య,గోపాల కృష్ణ, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యను అందించాలి ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మహబూబ్ నగర్ పట్టణం లోని ఎంవిఎస్ కళాశాల రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన గీతం ఉన్నత పాఠశాలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మహబూబ్ నగర్ అన్నింట్లో మొదటి స్థానంలో ఉంచాలన్నదే తన సంకల్పం అని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ లోని విద్యావంతులు, ఉద్యోగులు, వ్యాపార వేత్తలు అభివృద్ధికి కలిసిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ప్రశాంత్, అంజద్ పాఠశాల కరస్పాండెంట్ సుధారాణి, డైరెక్టర్లు అనిల్, క్రిష్ణ , రిషి కళాశాల డైరెక్టర్ చంద్రకళ వెంకటయ్య, ప్రతిభ జూనియర్ కళాశాల డైరెక్టర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహా న్యూస్ ఛానల్ పై దాడిని ఖండించిన ఐ.ఎన్.టి.యు.




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** హైదరాబాదులో మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై బి ఆర్ ఎస్ నేతల దాడిని ఐ ఎన్ టి యు సి నేతలు తీవ్రంగా ఖండించారు ఈ సందర్భంగా ఐఎన్టీయూసీ అచ్చంపేట తాలూకా కమిటీ మహబూబ్ అలీ మాట్లాడుతూ హైదరాబాదులో మహా న్యూస్ ఛానల్ హెడ్ కార్యాలయం పై కొంతమంది టిఆర్ఎస్ గుండాలు టిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేయడం జరిగిందని. దాడి చేసిన వారిని గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను అణిచివేసే ప్రయత్నం మేనని మీడియా సంస్థపై భౌతిక దాడులకు పాల్పడి విధ్వం చేయడాన్ని అచ్చంపేట ఐఎన్టీయూసీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.ఇలాంటి దాడులు ఎవరు చేసినా చట్టం కఠినంగా శిక్షించినట్టయితే ఇట్లాంటి దాడులు పునరావృతం కాకుండా ఉంటాయని దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఐఎన్టియుసి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, టౌన్ అధ్యక్షులు ఐఎన్టీయూసీ గౌస్ పాషా, మండల్ ఉపాధ్యక్షులు మౌలానా, తాలూకా ఉపాధ్యక్షులు ఉస్మాన్, వెంకటేష్, రాములు, రఘు, శ్రీరాం నాయక్ వెంకటేష్ మహేష్, రాజు, స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మన్ కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట లో ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలతో ముఖాముఖిగా నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నాగు రావు నామాజీ నివా సంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్,ప్రధాన కార్యదర్శి వడ్డే దత్తు, కోశా ధికారి హన్మంతు రావు,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,నక్క సత్యనారాయణ, సూర్యకాంత్ ,కుమార స్వామి తదితర నాయకులు టివిలో వీక్షించారు.ఈ సందర్భంగా రతాంగ్ పాండు రెడ్డి, రఘు రామయ్య గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ మాట్లాడుతు ప్రజలతో మమేకమై ప్రతి నెలకొక సారి ప్రజలతో నేరుగా మాట్లాడి ప్రజల సమస్యలు సూచనలు స్వీకరించే ఏకైక ప్రధాని నరేంద్రమోడీ ఒక్కరే అని అన్నారు.ఇలాంటి ప్రధాని ఉండడం గర్వకారణమని అన్నారు.

## 108 అంబులెన్సులోనే ప్రసవం



**మక్తల్ మేజర్ న్యూస్ :** అంబులెన్స్ లో మహిళా ప్రసవించిన ఘటన మక్తల్ మండలంలో చోటుచేసుకుంది మండల పరిధిలోని ఉప్పర్ పల్లి గ్రామానికి చెందిన ఎం.నేత్ర కు ఆదివారం తెల్లవారు జమున పురిటి నొప్పులు రావడంతో 108 కి సమాచారం రావడంతో హుటాహుటిన అంబులెన్స్ లో మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ.యం.టీ తాజుద్దీన్, పైలట్ యం.మహేష్ సకాలంలో తగిన చర్యలు తీసుకోవడం వల్ల తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు వెల్లడించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
## గురువులను ఘనంగా సత్కరించిన విద్యార్థులు




మదనాపురం మండల కేంద్రం లోని పూర్వవిద్యార్థులు 1989-1990బ్యాచ్ కొత్తకోట లోని సాయి కన్వెన్షన్ హాల్ లోపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం మదనాపురం ఎస్ఎస్సి బ్యాచ్ 35 సంవత్సరాల తర్వాత ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యాబుద్ధులు చెప్పిన గురువులను పూలతో స్వాగతం పలికి శాలువలతో సన్మానించారు. చిన్నప్పుడు చదువుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకొన్నారు. వారు మాట్లాడుతూ స్థిరపడిన అంశాలగురుంచి మాట్లాడారు. చదువుకున్న స్కూలుకు కానుకగా 40.000 వేల రూపాయలు విలువ గల డిజిటల్ ప్రొజెక్టర్ ప్రధానం చేశారు.చదువు నేర్పిన గురువులు టీకే కురుమన్న, ఎంకే కురుమన్న, వెంకట చలపతి, గోపాల్, వెంకటరమణ, వెంకటయ్య, మధుసూదన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చని ప్రభుత్వం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని మండల బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు ఆదివారం మండల పరిధిలోని కర్ణమయ్యకుంట తండా లక్ష్మీదేవి పల్లి తండా లలో సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తారని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలరాజు నాయకులు తిరుపతి యాదవ్ చంద్రశేఖర్ ఎండి మతిన్ ఎద్దుల గోపాల్ శేఖర్ యాదవ్ జహంగీర్ జగన్ నాయక్ ఆంజనేయులు నాయక్ తదితరులున్నారు.

# పాలమూరు పాత్రికేయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి..

**- ప్రభుత్వం పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళన తప్పదు టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య**




**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ లో జర్నలిస్టుల ఇండ్లు,ఇండ్ల స్థలాల సమస్యల పై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలపై ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఆదివారం హైదరాబాద్ నుంచి వచ్చిన ఫెడరేషన్ రాష్ట్ర నాయకుల బృందం ఇక్కడి జర్నలిస్టుల దీక్షా శిబిరాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జిల్లాలో గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన డబుల్ బెడ్ రూం ఇళ్ళను లబ్ధిదారులకు స్వాధీనపర్చక పోవడం సరైందికాదని అన్నారు. పట్టాలిచ్చిన ఇండ్లను జర్నలిస్టులకు స్వాధీనపర్చకుండా ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం, స్థానిక జిల్లా అధికార యంత్రాంగం వివక్ష చూపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే సమస్యను పరిష్కరించి జర్నలిస్టుల దీక్షలను విరమింప జేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. దీక్ష శిబిరాన్ని సందర్శించిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఐఎఫ్డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, వల్లాల జగన్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుడితాడు బాపురావు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వాకిట అశోక్ కుమార్, కార్యదర్శి మొలకల పల్లి గోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, టిడబ్ల్యూజెఎఫ్ జాతీయ కమిటీ సభ్యులు ఉమామహేశ్వర రావు,ఎల్క్ట్రానిక్ బాధ్యులు పసుపుల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎండి రఫీ,అనిల్, రవి కుమార్ లు తదితరులున్నారు.

## శ్రీ శ్రీ శ్రీ వీరబద్రేశ్వర స్వామి దేవాలయం లో ఘనంగా అన్నపూర్ణ దేవి అష్టమ వార్షికోత్సవం



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని క్యాతన్ పల్లి గ్రామ సమీపంలో వెలసిన శ్రీ భద్రకాళి సమేత శ్రీ శ్రీ శ్రీ వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం అన్నపూర్ణ దేవి అమ్మవారి 8 (అష్టమ) వ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు.కార్యక్రమం లో బాగంగా అమ్మవారికి విశేష అభిషేకం మరియు అలంకరణ తదుపరి భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణం ,కుంకుమార్చన కార్యక్రమాలు చేపట్టారు.అనంతరం తీర్థ ప్రసాద వితరణ పూజారి శరణయ్య స్వామి శిష్య బృందం ఆధ్వర్యం లో చేయడం జరిగింది.ప్రతి సంవత్సరం దాతలు కానగడ్డ బస్వరాజు ధర్మపత్ని సువర్ణ దంపతులు ప్రతి సంవత్సరం విశేష పూజలు మరియు అన్నదాన కార్యక్రమాలు చేయడం జరిగుతుందని ఆలయ పూజారి శరణయ్య స్వామి తెలిపారు.



## నేడు పేటలో జగన్నాథ రథయాత్ర ఉత్సవం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట పట్టణంలో ఈ నెల 30 న సోమవారం హరే రామ హరే కృష్ణ మందిర్ ఆధ్వర్యంలో పూరీ జగన్నాథ రథయాత్ర ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆదిత్య నర్సింహ దాస్ స్వామి తెలిపారు.పట్టణంలో మొట్ట మొదటి సారిగా ఈ రథయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సాయంత్రం 3 గంటలకు సరాఫ్ బజార్ లోని బాలాజీ మందిరం నుంచి రథయాత్ర ప్రారంభమంది అవుతుందని సెంటర్ చౌక్,వీర సావర్కర్ చౌరస్తా గుండా సత్యనారాయణ చౌరస్తా వరకు సాగుతుందని తెలిపారు.ఈ రథయాత్రలో ముఖ్య అతిథులుగా ఎంపి.డి కే.అరుణ,ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి,ముఖ్య వక్తగా వరదరాజ. దాస్ ప్రభుజీ పాల్గొంటారని తెలిపారు.ఈ సందర్భంగా రథయాత్ర కరపత్రాన్ని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ, నర్సింహ దాస్, ఉమాకాంత్, శ్రీనివాస్ తదితరులు ఆవిష్క రించారు.పట్టణంలో మొట్ట మొదటి సారిగా నిర్వహిస్తున్న జగన్నాథ రథయాత్ర లో అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# నేడు తాండూరు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభం...

◆ నాలుగు మండలాల్లో కార్యకర్తల సమావేశాలు
◆ జోరుహెూరుగా సాగనున్న సమావేశాలు
◆ సమావేశాల్లో పాల్గొననున్న లోకల్

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తోపాటు పలువురు రాష్ట్ర నేతలు



**తాండూరు,మేజర్ న్యూస్(జూన్ 29):** తాండూరు నియోజికవర్గం స్థాయిలో ఈరోజు సోమవారం నాడు వివిధ అభివృద్ధి పనుల తోపాటు కార్యకర్తల సమావేశాలను ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగానే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు,సమావేశాల గురించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు ఆదివారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు.అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ముందుగా యాలాల మండలంలోని పగిడిపల్లి నుండి పటేల్ చింతతాండా వరకు ఒక కోటి ఎనబై ఐదు లక్షలతో ఏర్పాటు చేసిన బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారు.అలాగే బషీరాబాద్ మండలం లోని శ్రీ ఏకాంబ్రేశ్వర స్వామి దేవాలయం ఖమాన్ నుండి దేవాలయం వరకు తొంబై ఐదు లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును శంకుస్థాపన చేయనున్నారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తోపాటు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలైన పలువురు పాల్గొననున్నారు.అలాగే పార్టీ కార్యక్రమాలల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నేతలు,పరిశీలకులైన వినోద్ కుమార్ రెడ్డి, రాంశెట్టి, నరేందర్ పాల్గొననున్నారు. అభివృద్ధి కార్యక్రమాల తర్వాత నియోజకవర్గం లోని బషీరాబాద్, యాలాల,తాండూరు మండలం,పెద్దేముల్, తాండూరు మునిసిపల్ పరిధిలో కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నారు.ఈ సమావేశాల్లో పార్టీకి సంబంధించిన నామినేటెడ్ పదువులు,మండలాల మరియు మున్సిపల్ అధ్యక్ష పదవుల కోసం ఆశ పడుతున్న వారి నుండి దరఖాస్తులు స్వీకరించనున్నారు, అందుకుగాను ఆయా మండలాలకు చెందిన పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు పేర్కొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో పదవీ విరమణ సర్వసాధారణం

◆ ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి
◆ ప్రధానోపాధ్యాయుడు ఎన్ హన్మప్ప సేవలు మర్చిపోలేనివి
◆ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానోత్సవం
◆ ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శన

**యాలాల మేజర్ న్యూస్ :(జూన్ 29)**
ఉపాధ్యాయ వృత్తిలో ఉద్యోగులకు పదవి విరమణ ప్రతి ఒక్కరికి తప్పనిసరి అని ఉమ్మడి మహబూబ్ నగర్ రంగారెడ్డి,హైదరాబాద్ జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి అన్నారు. ఆదివారం అక్కంపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఎన్ హన్మప్ప పదవీ విరమణ అభినందన సభలో హాజరై శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... తాండూరు తులసి గార్డెన్ లో ప్రధానోపాధ్యాయుడు హన్మప్ప పదవి విరమణ మహెూత్సవం గత 30 సంవత్సరాలుగా తన ఉద్యోగ జీవితాన్ని విద్యా సేవకే అంకితంగా మార్చుకొని నిరంతరం నూతన తరం కోసం విద్యాబోధనలో ప్రతిభ కనబరిచిన అక్కంపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు



హన్మప్పను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఉద్యోగ పదవి విరమణ మహెూత్సవంలో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హన్మప్ప మాట్లాడుతూ....

ఉపాధ్యాయ వృత్తి ప్రస్థానంలో ఎందరెందరో విద్యార్థులను జాతి గర్వించే ఉత్తమ పౌరులను తీర్చిదిద్దిన హన్మప్ప విధి నిర్వహణను మించిన దేశసేవ లేదని తపించి సమయపాలన, అంకితభావంతో విధులు నిర్వహించి ఉపాధ్యాయ లోకానికి ఆదర్శంగా నిలిచారన్నారు,ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా తపస్ అధ్యక్షులు కొత్త గండి అంజిరెడ్డి, భాస్కర్ యోగి ప్రచార కార్యదర్శి జాతీయ సాహిత్య పరిషత్, సభాధ్యక్షులు శ్రీనివాసరావు యాలాల్ తపస్ అధ్యక్షులు,యాలాల్ ఎంఈఓ దర్మిది రమేష్, బషీరాబాద్ ఎంఈఓ దూస రాములు,విష్ణువర్ధన్ రెడ్డి,సుధాకర్ అగ్గనూరు ఉపాధ్యాయులు ,యాలాల్ మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,పిఆర్టియు యాలాల్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణరెడ్డి, రాములు వివిధ సంఘాల ప్రతినిధులు,స్థానిక ప్రజాప్రతినిధులు, బంధు మిత్రులు,శ్రేయోభిలాషులు పాల్గొన్నారు,




# అపూర్వ ఆత్మీయ సమ్మేళనం

## 25 ఏళ్ల తర్వాత కలుసుకున్న బాల్య మిత్రులు



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూన్ 29):**
కొడంగల్ పట్టణంలోని శ్రీ బాలాజీ కేజీ ఉన్నత పాఠశాల 1999–2000 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. వివిధ ప్రాంతాలు, వివిధ హోదాల్లో ఉన్న బాల్య మిత్రులు 25 ఏళ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనంతో కలుసుకొని ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమ పాఠశాల నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పించి ఉన్నతికి కారణమైన అప్పటి ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటప్ప, ఉపాధ్యాయులు పద్మావతి, శరత్‌కళ, రవికుమార్, నారాయణ, నర్సింగ్‌నాయక్, పూర్వ విద్యార్థులు రవికుమార్, అనంతప్రసాద్ చారి, శ్రీనివాస్, వినోద్‌కుమార్, సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే గిరిజనుల సమగ్రాభివృద్ధి

● ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్



**కొడంగల్, మేజర్ న్యూస్ (జూన్ 29) :**
కాంగ్రెస్‌తోనే గిరిజనుల సమగ్రాభివృద్ధి సాధ్యమని ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తార్యానాయక్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కనీసం ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నారన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూర్‌తో సొంతింటి కలను సాకారం చేస్తున్న ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. ప్రతీ ఒక్కరూ సొంత ఇంటిలోనే జీవించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. గిరిజన తండాలకు ప్రత్యేక నిధులు కేటాయించడంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సహకారంతో కొడంగల్ నియోజకవర్గంలోని గిరిజన తండాలు అభివృద్ధి, సంక్షేమం వైపు దూసుకువెళ్తున్నాయన్నారు.

# సాయిచంద్ విగ్రహ ఆవిష్కరణకు తరలిన నాయకులు



సాయిచంద్ విగ్రహ ఆవిష్కరణకు తరలి వెళ్తున్న నాయకులు

**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూన్ 29):** తెలంగాణ ఉద్యమకారుడు, గిడ్డంగుల శాఖ కార్పోరేషన్ మాజీ చైర్మన్ సాయిచంద్ మౌర్య విగ్రహ ఆవిష్కరణకు నాయకులు తరలి వెళ్లారు. ఆదివారం అమరచింతలో సాయిచంద్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, దళిత సంఘాల నాయకులు డప్పు శ్రీనివాస్, మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షుడు చిన్నికృష్ణ, తెలంగాణ ఉద్యమకారుడు గౌరగాళ్ల కృష్ణ, ప్రకాశ్, బాలకృష్ణయ్య, కృష్ణయ్య, డప్పు సురేశ్, దీపక్, కళాకారుడు బాలు తదితరులు తరలి వెళ్లారు.

# సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ నియామకం



ఉపాధ్యక్షులు శ్రీశ్రీశ్రీ కృష్ణ స్వామి మహరాజ్



రైతు సేన బాధ్యతలు చేపట్టిన సేనావత్ భీమా నాయక్

దోమ, మేజర్ న్యూస్ (జూన్ 29): సామాజిక రాజకీయంగా సంస్కృతికంగా అసమానతకు గురవుతున్న లంబాడీల హక్కులను చైతన్య పరిచేందుకు చట్టబద్ధంగా ప్రభుత్వ పరమైన హక్కుల సాధనకై సేవాలాల్ సేన కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ధర్మ జగరణ అధ్యక్షులు శ్రీ శ్రీ శ్రీ కిషన్ స్వామి మహారాజ్ అన్నారు. తండాలో స్వయంపాలనకై 500 మందికి పైగా ఉన్న జనాభా గలిగిన తండాను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలకు పదవులు అందించడం జరిగింది. దీనిలో భాగంగా శ్రీ శ్రీ శ్రీ కిషన్ మహారాజ్ ను రాష్ట్ర ధర్మ జాగరణ సమితి అధ్యక్షులుగా, రాష్ట్ర అధికార రైతు సేన బాధ్యతలు చేపట్టినైన నేనవత్ భీమా నాయక్ నియమితులు అయ్యారు. దీంతో వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**బంట్వారం, మేజర్‌న్యూస్ (జూన్ 29):** సుల్తాన్‌పూర్ గ్రామ పరిధిలో ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే... సంగారెడ్డి జిల్లా పాశేపల్లి గ్రామానికి చెందిన మేతరి రమేష్(30) ఈనెల 27 నాడు బంట్వారం మండలం సుల్తాన్ పూర్ గ్రామంలో తన చెల్లి ఇంటికి కుటుంబ సభ్యులతో పాటు వచ్చాడు. ఆ రోజు సాయత్రం ఇంట్లో అందరు తిని పడుకున్న తర్వాత ఇంట్లో నుండి గోడదూకి వెళ్లిపోయాడు. గ్రామ చివర్లో నాగుపల్లి నారాయణ పొలంలో వేప చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మృతుడి భార్య మేతరి సరోజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

## మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణానికి చెందిన బైక్ మెకానిక్ బాలు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు ఆదివారం మృతుని నివాసానికి చేరుకొని ఐదువేల రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు, ఆపదలో ఉన్న పేద ప్రజలకు మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం చేస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రసూల్ ఖాన్, జగన్, అంజి గౌడ్, శ్రీకాంత్ నేత, వినీల్, శ్రీకాంత్, అలీమ్ తదితరులు ఉన్నారు.

## డిగ్రీ కళాశాలకు తీరిన తరగతి గదుల కొరత



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అదనపు తరగతి గదుల కొరకు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి కళాశాలకు పక్కనే నిర్మించిన ఆరు నూతన గదులను కళాశాలకు అప్పగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... వచ్చే విద్యా సంవత్సరానికి డిగ్రీ కళాశాలకు నూతన భవనాన్ని నిర్మించి ఇవ్వనున్నట్లు మంత్రి స్పష్టమైన హామీ ఇచ్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మంత్రి సూచన మేరకు మక్తల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్ట సురేష్ గుప్తా, వాకిటి నాగరాజ్ గదుల తాళాలు కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్ కు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రికి, సహకరించిన నాయకులకు, జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేష్ కు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జహంగీర్, తిరుపతి, రమేష్ గౌడ్, ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రమాద భీమా 10 లక్షలు మంజూరు
## స్త్రీనిధి మేనేజర్ విక్రమ్ కుమార్



**బిజినపల్లి, మేజర్ న్యూస్:** రోడ్డుప్రమాదం లో మరణించిన బిజినపల్లి మండలం వట్టెం గ్రామానికి చెందిన చిట్టెమ్మ అనే మహిళా సంఘ సభ్యురాలి కుటుంబానికి ప్రభుత్వం నుండి ప్రమాద భీమా 10 లక్షల రూపాయలు మంజూరు అయినట్టు స్త్రీనిధి మేనేజర్ విక్రమ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా మహిళా సంఘ సబ్యులకు లోన్ భీమా, ప్రమాద భీమా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని సహజంగా మరణించిన సంఘ సభ్యురాలికి చెందిన బ్యాంకు రుణ బకాయి నిల్వను గరిష్టంగా 2 లక్షల వరకు మాఫీ చేస్తున్నదని, ప్రమాద వశాత్తు మరణించిన సంఘ సభ్యురాలి కుటుంబానికి 10 లక్షలు భీమా అందిస్తున్నది తెలిపారు .గ్రామీణ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలు, స్త్రీనిధి ద్వారా ఈ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు పరుస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

## వరి ధాన్యం ఆర్ఎన్ఆర్ రూ. 2,116

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు ఆదివారం (ఆర్ఎన్ఆర్) ధాన్యం 1,202బస్తాలు రాగా,1010 ధాన్యం165బస్తాలు వచ్చినట్లు(ఆర్ఎన్ఆర్)సన్నరకం ధర క్వింటాకు గరిష్టంగా రూ.2,116ధర లబించినట్లు,కనిష్టంగా క్వింటాకు రూ.1,316ధర లబించినట్లు,వరి దొడ్డురకం1010దాన్యం క్వింటాకు గరిష్టంగా రూ.1,878ధర పలికినట్లు,కనిష్టంగా క్వింటాకు రూ.1,316ధర లబించినట్లు,మార్కెట్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.

# స్థానిక మంత్రి జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇప్పించలేకున్నారా?

- కొల్లాపూర్ మంత్రి జూపల్లి ఇలాకా పాతికేళ్ల పాలనలో ఇండ్లకు నోచుకోని జర్నలిస్టులు
- టి డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ




**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యేగా మంత్రిగా పాతికేళ్లుగా పాలన కొనసాగుతున్న నేటి వరకు జర్నలిస్టులు ఇండ్లకు నోచుకోలేదని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ అన్నారు. ఆదివారం టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కొల్లాపూర్ పట్టణంలోని నియోజకవర్గ జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు దీక్షలు నేటికీ ఐదో రోజుకు చేరుకున్నాయి ఈ దీక్షలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామచంద్రయ్య టిడబ్ల్యూజేఎఫ్ తాలూకా కన్వీనర్ జలకం మద్దిలేటి జిల్లా నాయకులు మల్లికార్జున సాగర్ సీనియర్ జర్నలిస్టులు నాయకులు బి కురుమయ్య సిపి నాయుడు కారంగి గోవిందు భాను ప్రకాష్ జల్లాపూర్ సురేందర్ రామకృష్ణ మల్లేష్ తరుణ్ రాములు నరేష్ కార్తీక్ తన్వీర్ నాగయ్య రమేష్ దీక్షలో కూర్చున్నారు జర్నలిస్ట్ లు నిర్వహిస్తున్న ఈ దీక్షలకు సంఘీభావంగా టీఎన్జీవో బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు చాపల గోపి ,గణేష్, సుధాకర్ ,శ్రామిక వికాస కేంద్రం స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ వై లక్ష్మణరావు ఇటుక బట్టీల సంఘం అధ్యక్షుడు బోరెల్లి సంగేమ్ దండోరా నాయకులు పుట్టపాక రాము చిన్నంబాయి మండల బిజెపి అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి సంఘీభావం తెలిపారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఏమైనా డిమాండ్లను కోరుతున్నారే తప్ప గొంతెమ్మ కోరికలు కోరడం లేదని అన్నారు అహర్నిశలు పాలకులైన ఎమ్మెల్యే మంత్రి మీరు ప్రజలకు అందిస్తున్న సందేశాలను ప్రచార ప్రచార రకాలుగా తమ కలంతో లిఖిస్తున్నారు గ్రామాల్లో పట్టణాల్లో ఉన్న సమస్యలను ప్రజల తరఫున పాలకులకు ప్రభుత్వానికి అందిస్తున్న జర్నలిస్టులను రోడ్లపైకి వచ్చే విధంగా పాలకులు కాలయాపన చేయడం సరైన పరిష్కారం కాదన్నారు .వారి డిమాండ్ల కోసం శాంతియుతంగా పోరాడుతున్నారన్నారు మా తరఫున మంత్రి జూపల్లి కృష్ణారావు అనుకుంటే వీరి సమస్య క్షణాల్లో పూర్తి అవుతుందని నియోజకవర్గంలోని జర్నలిస్టులు అందరికీ మీ ముద్ర పడేవధంగా వీరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతున్నామన్నారు లేదంటే వీరి ఉద్యమాలు ఉధృతం అవుతాయని శాంతియుతంగా పరిష్కరించడం న్యాయబద్ధమైనదని తెలియజేశారు.

# అబద్దాలతో మసిబూసి మారేడు కాయ చేయాలని చూస్తున్నారు

- ర్యాలంపాడు రిజర్వాయర్ రిపేర్ల పై ఇంకా ఎన్ని రోజులు అబద్ధాలు చెబుతారు
- సిట్టింగ్ హైకోర్టు చర్జిచే ఎంక్వయిరీ చేయించాలి
- జూరాల ప్రాజెక్టు, ర్యాలంపాడు రిజర్వాయర్ ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే భరత సింహారెడ్డి

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ర్యాలంపాడు రిజర్వాయర్ పై ఇంకెన్ని రోజులు అబద్దాలు చెప్తారని మసిపూసి మారేడు కాయ చేసి అది చేస్తాం, ఇది చేస్తామంటూ రోజుకో అబద్దం చెబుతున్నారని ఆయన అన్నారు. గట్టు లిఫ్ట్ రివ్యూ మీటింగ్ వచ్చినప్పుడు ర్యాలంపాడు రిజర్వాయర్ కు రిపేర్లు చేస్తామని చెప్పిన నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మళ్లీ ఆరు నెలల తర్వాత వచ్చి మళ్లీ ఉత్త మాటలు చెప్పి రిపేర్లు చేస్తామంటూ కాకమ్మ కబుర్లు చెబుతున్నారని మండిపడ్డారు. ర్యాలంపాడు రిజర్వాయర్ నిర్మాణము కేవలం రెండు టీఎంసీలకు డిజైన్ చేయబడింది అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఇప్పుడు నాలుగు టీఎంసీల నీళ్లు ఆపాలన్నా, బుంగలు రిపేర్లు జరగాలన్న బండ్ మార్చాల్సిందేనని ఆయన తేల్చి చెప్పారు. దీనిపై గతంలోనే తాము ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ అప్పటినుంచి మురళీధర్ రావు బిల్లులు చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పుడు జరిగే అన్ని పరిణామాలపై గతంలోనే తాము స్పష్టంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. 300 పేజీల నివేదిక తమ దగ్గర ఉన్నదని ఇందులో ఏ ఒక్కటి అబద్ధమాన్ని తీర్చిన తాము రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. ర్యాలంపాడ్ రిజర్వాయర్ పై సిట్టింగ్ హైకోర్టు జడ్జిచే విచారణ చేయాలని డిమాండ్ చేశారు.జూరాల ప్రాజెక్టు పై నిజాలే చెప్పాను జూరాల ప్రాజెక్టుపై ముమ్మాటికి తాను మొత్తం నిజాలే మాట్లాడడం జరిగిందని, ఎవరిని



భయభ్రాంతులకు గురి చేసినందుకు మాట్లాడలేదని విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. లిఫ్టులు పనిచేయకపోయినా సిల్ట్ ను తొలగించామని చెప్పడం వారికే చెల్లుతుందన్నారు. స్వప్న కన్స్ట్రక్షన్ కంపెనీకి ఎలాంటి పనులు చేయకుండానే ఏటా నాలుగు కోట్లు ఇస్తున్నది వాస్తవం కాదా అనే విషయాన్ని ఆఫీసర్లు, అధికార పార్టీ నాయకులు బహిర్గతం చేయాలన్నారు. రోప్ లు తెగిపోయి నాలుగు గేట్లు ద్వారా నీళ్లు కూడా వదిలేయని పరిస్థితి ఉన్నదన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, బిజెపి సీనియర్ నాయకులు మిర్జాపురం రామచంద్రరెడ్డి, సంజీవ్ భరద్వాజ్, కృష్ణం రాజు, రఘు గౌడ్ తదితరులు ఉన్నారు.

## మహా న్యూస్ ఛానెల్ కార్యాలయంపై.దాడి హేయమైన చర్య.
## ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సమర్ధనీయంకాదు.
## దాడిని తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే.



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** మహా న్యూస్ ఛానల్ కార్యాలయం పై దాడి హేయమైన చర్య అని ప్రజాస్వామ్యంలో ఎలాంటి దాడులు సమర్ధనీయం కాదని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు దాడిని వారు తీవ్రంగా ఖండించారు. శనివారం హైదరాబాదులోని మహా న్యూస్ ఛానల్ హెడ్ ఆఫీస్ పై కొంతమంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండాలు దాడి చేయడం జరిగింది..దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కట్టంగా శిక్షించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన గూండాలు పత్రికా స్వేచ్ఛను అణచివేసే ప్రయత్నమేనని మీడియా సంస్థపై భౌతిక దాడులకు పాల్పడి విధ్వంసం సృష్టించడం అత్యంత దారుణం.ప్రజల కోసం నిరంతరం పని చేసే మీడియా గొంతును నొక్కే ఇలాంటి ప్రయత్నాలను ఎవరు సహించకూడదు.బెదిరింపులు, దాడులతో పత్రికా స్వేచ్ఛను అణచివేసే ధోరణి సరికాదు. మీడియా సంస్థలు ప్రసారం చేసే కథనాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే, వాటిని సరిచేసుకునేందుకు చట్టబద్ధమైన, ప్రజాస్వామ్య మార్గాలు ఉన్నాయని. మహా న్యూస్ ఛానెల్పై జరిగిన ఈ విధ్వంసాన్ని తెలుగు ప్రజలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఖండించాలి. మహా న్యూస్యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు నా సంఘీభావంతెలుపుతున్నానునిందితులపై వెంటనే కఠిన చర్యలు ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
గద్వాల జిల్లా :
గద్వాల రూరల్, అయిజ, రూరల్,
ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల,
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350